క్లుప్తంగా

16న 'కళింగాంధ్ర గాంధీ' పుస్తకావిష్కరణ

శ్రీకాకుళం కల్చరల్ : స్థానిక కళింగ వైశ్య కల్యాణ మండపంలో ఈ నెల 16న 'కళింగాంధ్ర గాంధీ పొట్నూరు స్వామిబాబు' పుస్తకావిష్కరణ జరుగుతుందని కళింగ వైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోణార్క్ శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ రచయిత నల్లి ధర్మారావు రచించిన ఈ పుస్తకాన్ని మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, సుడా చైర్‌పర్సన్ కోరాడ ఆశాలత, రచయిత అట్టాడ అప్పలనాయుడు, వివిధ సంఘాల నాయకులు హాజరవుతారని తెలిపారు. అభిమానులంతా హాజరుకావాలని కోరారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు సాయం



రూ.25వేలు అందజేస్తున్న దృశ్యం

లావేరు: మండలంలోని గుమడాంలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని స్థానిక అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధులు నిర్ణయించారు. శనివారం ఎంపీటీసీ జగ్గురోతు మహాలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నేత జగ్గురోతు తవిటినాయుడును కలిసి విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని కోరగా వెంటనే స్పందించి రూ.25వేలు అందజేశారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

'ఆరవెల్లి'కి నివాళులు



నివాళులు అర్పిస్తున్న ఉపనిషన్మందిరం సభ్యులు

శ్రీకాకకుళం కల్చరల్: సంస్కృతాంధ్ర పండితులు, ఉపనిషన్మందిరం పూర్వ కార్యదర్శి ఆరవెల్లి లక్ష్మీనారాయణాచార్యులు ప్రథమ వర్ధంతి శనివారం అరసవల్లి బాలాజీ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఉపనిషన్మందిరం ప్రతినిధులు హాజరై నివాళుల అర్పించారు. ఈ సందర్భంగా మందిరం అధ్యక్షుడు గుమ్మా నగేష్ మాట్లాడుతూ 50 ఏళ్ల పాటు ఆరవెల్లి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆరవెల్లితో గల సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మందిర ఉపాధ్యక్షులు పి.పతంజలిశాస్త్రి, సభ్యులు ఎన్.నరసింహమూర్తి, ఆర్.ప్రసాదరావు, జంధ్యాల శరత్ బాబు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.


రుణాలతో ఆర్థిక ప్రగతి



అవగాహన కల్పిస్తున్న అధికారులు

జి.సిగడాం: యూనియన్ బ్యాంకు ద్వారా రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న ప్రగతి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచి మేనేజర్ శాంతకుమార్ అన్నారు. శనివారం వెంకయ్యపేట, జగన్నాథవలస గ్రామాల్లో నిర్వహించిన సమావేశంలో బీఎం మాట్లాడుతూ రుణాలను సకాలంలో చెల్లిస్తే వడ్డీ రాయితీ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ బోస్, గౌతమి, నాయకులు బాణాల సూర్యనారాయణ, కొరగింజి సూర్యనారాయణ, తవిటిరాజు, మచ్చ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక చికిత్సపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న రెడ్‌క్రాస్ బృందం

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని అంబేడ్కర్ బాలికలు గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాలలో శనివారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విపత్తుల సమయంలో చేపట్టాల్సిన ప్రాథమిక చికిత్సపై అవగాహన కల్పించారు. సీపీఆర్, రక్తస్రావం నియంత్రణ, కుట్లు, బ్యాండేజీలు వేయడాన్ని వివరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు.. నిస్వార్థ సేవకులు

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తున్న గ్రామ, వార్డు వలంటీర్లు నిస్వార్థంగా సేవలందిస్తూ అందరి మన్ననలు చూరగొంటున్నారు. లబ్ధిదారుల చెంతకే పథకాలు అందజేస్తూ ఆసరాగా నిలుస్తున్నారు. ప్రతి పథకానికి సంబంధించి అర్హుల వివరాలను సచివాలయాలకు చేరవేస్తూ సంక్షేమ వారధులుగా ప్రశంసలు అందుకుంటున్నారు.

– గార/లావేరు/ఎచ్చెర్ల క్యాంపస్

వలంటీర్ వ్యవస్థతో ఇంటికే పథకాలు



ఇద్దరు ఆడ పిల్లలకు పెళ్లి చేశాను. ప్రస్తుతం ఒంటరిగా జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వ పథకాలే ఆధారంగా జీవిస్తున్నాను. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు గ్రామ వలంటీరు సుజాత ఇంటికి వచ్చి అందజేస్తున్నారు. పింఛనుతో పాటు డ్వాక్రా రుణమాఫీ, రేషన్, చేయూత వంటి పథకాలు అందుతున్నా యి. వలంటీర్ వ్యవస్థ బాగుంది.

– కొత్తకోట సన్యాసమ్మ, ఫరీదుపేట, ఎచ్చెర్ల మండలం

సేవలు సంతృప్తికరం



నేను ఒంటరి మహిళను. జగన్‌బాబు ప్రభుత్వంలో వలంటీర్లు వచ్చాక మాకు కష్టాలు తీరాయి. గతంలో పంచాయతీ కార్యాలయానికి వెళ్లి నాలుగురోజులు కూర్చోవాల్సి వచ్చేది. వేలిముద్రలు పడక, మిషన్లు పనిచేయక డబ్బులు అందేవికావు. ఇప్పుడా పరిస్థితి లేదు. వలంటీరు జ్యోతి మా ఇంటికి ఒకటో తేదీనే వచ్చి పింఛన్ కింద రూ.2750 అందజేస్తోంది. నాకు కాలు విరిగిన సమయంలో ఎచ్చెర్ల మండలం బొంతలకోడూరులో కుమార్తె ఇంటికి వెళ్తే అక్కడికి వచ్చి మరీ పింఛన్ ఇచ్చేది. ఛార్జీలు డబ్బులు ఇచ్చినా తీసుకునేది కాదు. నేను ఎక్కడ ఉన్నా ఒకటో తేదీనే డబ్బులు అందిస్తుంది. వలంటీరు సేవలు సంతృప్తికరంగా ఉన్నాయి.

– మెరకాన అప్పమ్మ, జొన్నలపాడు కాలనీ, గార మండలం

ఆస్పత్రి వచ్చి పింఛన్..



అనారోగ్యసమస్యలతో రాగోలు జెమ్స్ ఆసుపత్రిలో చేరాను. ఆస్పత్రిలో మందులు, ఖర్చుల కోసం ఇబ్బందిగా ఉండేది. ఆ సమయంలో వలంటీరు కృష్ణవేణి ఆసుపత్రికి వచ్చి పింఛన్ డబ్బులు అందజేసింది. కష్టకాలంలో డబ్బులు అందడంతో ఆనందపడ్డాను. వలంటీర్ సేవలు మరువలేనివి.

– పొదుగు జనార్దన్, వెంకటాపురం, లావేరు మండలం

ఇంటింటా సంక్షేమమే లక్ష్యం



జీజీవలసలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు: ప్రతి కుటుంబానికి మంచి చేయాలన్నదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు–2 సచివాలయం పరిధిలోని జీజీవలస, కేశవరాయునిపురం గ్రామాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. వలంటీర్ల ద్వారా పార్టీలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు ఉకలాపు శ్రీనివాసరావు, అలుపున రమణమ్మ నారాయణరెడ్డి,, రణస్థలం ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ అధ్యక్షుడు బొంతు సూర్యనారాయణ, లావేరు సర్పంచ్ ఉర్లాపు లక్ష్మీ, లావేరు–2, 1 ఎంపీటీసీలు ఇనపకుర్తి సతీష్, దోకల రాధ, సచివాలయం కన్వీనర్లు తార అప్పలరాజు, లంకలపల్లి భాస్కరరావు, మహదాసు ఉషా, మహదాసు చక్రధరరావు, మహిళా అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మీ, ఎంఈవో ఎల్.ఈశ్వరరావు, ఏవో డి.మహేష్‌నాయుడు, ఏఈలు ఎల్.అప్పన్న, బి.శివబాబు, ఏపీఎం బి.మాధవీలత, ఏపీఓ ఆర్.సత్యవతి, నాయకులు అలుపున నారాయణరెడ్డి, ఇనపకుర్తి రాంబాబు, లంకలపల్లి గోపి, సగరపు విశ్వనాథం, సాదే దుర్గారావు, తార సోములు, పల్లంటి రమణ, ఇనపకుర్తి బాబురావు, భూరగొల్ల, భైరి ఆదినారాయణ, లంకలపల్లి వెంకన్న, ఇనపకుర్తి చంద్ర శేఖర్, లంకలపల్లి చిన్నారావు, కొండక ప్రసాద్, పైడి దాము, ఇనపకుర్తి చలపతి, కొండక త్రినాథ్, లంకలపల్లి రాజు, సురేష్, రామదాసు, మహేష్, నాగయ్య, శ్రీను, రమణ, చిన్నయ్య పాల్గొన్నారు.

లావేటిపాలెంలో మంచినీటి సమస్య పరిష్కారం

లావేరు: మండలంలోని లావేటిపాలెంలో ఈ నెల 14న జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌కు గ్రామంలో మంచినీటి సమస్య ఉందని స్థానికులు చెప్పారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి మంచినీటి బోరు వేయించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించారు. శనివారం అధికారులు ఏర్పాట్లు చేసి ఎమ్మెల్యే చేతుల మీదుగా బోరు పనులు ప్రారంభించారు.

ఇంటింటా ఓటరు సర్వే



వీడియోకాన్ఫరెన్స్‌లో రణస్థలం అధికారులు

రణస్థలం: ప్రతి బూత్ లెవెల్ అధికారి ఇంటింటా ఓటర్ సర్వే చేపట్టాలని తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్ ఆదేశించారు. ఈ మేరకు కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ మండల స్థాయిలో తహసీల్దార్లు, సూపర్ వైజర్లు, బూత లెవెల్ అధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రణస్థలంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జి.కె.శ్రీనివాసరావు, సూపర్‌వైజర్లు, బీఎల్వోలు పాల్గొన్నారు.

పేదల కష్టాలు తీర్చే ప్రభుత్వమిది



గార: తండ్యాలపేటలో ధ్రువపత్రాలు అందజేస్తున్న మంత్రి



శ్రీకాకుళం రూరల్: కిష్టప్పపేటలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదల కన్నీళ్లు, కష్టాలను తీర్చిన ప్రభుత్వం తమదేనని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. రూరల్ మండల పరిధిలోని కిష్టప్పపేటలో వైఎస్సార్ సీపీ నాయకులు బాణ నర్సింగరావు, గుండ హరేష్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలు అమల్లో మధ్యవర్తిత్వం లేకుండా పాలన సాగుతోందన్నారు. నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే నగదు జమ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 90 శాతం హామీలు నెరవేర్చినట్లు తెలిపారు. సాంకేతికతను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో పారదర్శకంగా భూ సర్వే చేస్తున్నట్లు చెప్పారు. ఆర్బీకే సెంటర్లు, సచివాలయాలు, వెల్‌నెస్ సెంటర్ల ద్వారా ప్రజలకు మరింత చేరువవుతున్నామన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక విపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని పట్టించుకోవద్దన్నారు. రూ.1.65 లక్షలు కేటాయించి పాఠశాలల్లో డిజిటల్‌స్క్రీన్‌లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ మన తరాలు బాగుండాలంటే భవిష్యత్‌లోనూ ఈ ప్రభుత్వానికే పట్టం కట్టాలన్నారు. ఎల్లో మీడియా, దత్తపుత్రుడు, చంద్రబాబులను నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీను, ఎంపీపీ అంబటి నిర్మల, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, మాజీ డీసీఎంఎస్ సభ్యులు గొండు కృష్ణమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు గొండు కృష్ణ, పార్టీ నాయకులు బగ్గు అప్పారావు, చిట్టి రవికుమార్, రుప్ప అప్పలసూరి, బొబ్బాది చంద్రమౌళి, భగవాన్ దాస్, గుండ ఢిల్లీరావు, రఘుపతినాయుడు, శ్రీను, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గార: ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని, చెబితే చేసి తీరుతామన్నది సీఎం జగన్ ప్రభుత్వ నినాదమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శనివారం గార మండలం శ్రీకూర్మం పంచాయతీ తండ్యాలపేట సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తండ్యాలపేట పరిధిలో 450 మందికి ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, గొండు కృష్ణమూర్తి, బరా టం నాగేశ్వరరావు, సర్పంచ్ గోరు అనిత, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణ, పీస గోపి, అంధవరపు బాలకృష్ణ, ఊట అప్పలనాయుడు, మనెమ్మ, రాజు, సుగ్గు మధురెడ్డి పాల్గొన్నారు.



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సర్టిఫికెట్లు అందిస్తున్న మంత్రి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం ఎల్‌బీఎస్ కాలనీలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, సాధు వైకుంఠరావు, పొన్నాడ రుషి, కోణార్క్ శ్రీను, ఎన్ని ధనుంజయరావు, దానేటి శ్రీధర్, శోభన్, గణపతి పట్నాయక్, రజనీకాంతారావు పాల్గొన్నారు.

క్రైస్తవుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న క్రైస్తవులు

శ్రీకాకుళం: మణిపూర్‌లో కొందరు మతోన్మాదులు చేస్తున్న దాడుల్లో మరణించిన క్రైస్తవుల ఆత్మకు శాంతి కలగాలని, దాడులకు నిరసనగా ఎచ్చెర్ల నియోజకవర్గం పాస్టర్స్ మినిస్ట్రీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు బైరి ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ర్యాలీగా వెళ్లి కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌కు వినతిపత్రం అందించారు.

శాలిహుండంలో 'వైఎస్సార్ కంటి వెలుగు'

గార: శాలిహుండం సచివాలయం పరిధిలో వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లో శనివారం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఆప్తాలమిక్ వైద్యాధికారి రామచంద్రరరావు 48 మంది కళ్లను పరీక్షించి మందులు అందజేశారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు



జి.సిగడాం: బాతువలో ధ్రువపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



రణస్థలం: కృష్ణాపురంలో ధ్రువపత్రాలు అందిస్తున్న పిన్నింటి సాయికుమార్



ఎచ్చెర్ల క్యాంపస్: పూడివలసలో ధ్రుపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ చిరంజీవి

జి.సిగడాం: జగనన్న పాలనలోనే ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం గెడ్డకంచరాం, బాతువ గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.వి.ప్రసాదరావు, ఎంపీడీఓ నిశ్చల, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యులు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్లు ఏర్నెన ప్రకాశరావు, పల్లేటి సన్యాసిరావు, కలిశెట్టి శాంతారావు, ఎంపీటీసీలు పరసరాపు మంగమ్మ, బూటు దమయంతి, నాయకులు బూటు అప్పారావు, మామిడి బలరాం, వాన వెంకటరమణ, పైల త్రినాథరావు, మండల పంచాయతీ అధికారి ఎస్.శ్రీనివాసరావు, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, పంచాయతీ కార్యదర్శి కూనిబిల్లి కోటేశ్వరావు, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

– లావేరు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను ఉచితంగా అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ తెలిపారు.లావేరు–1 సచివాలయం వద్ద శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పలువురికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, రణస్థలం ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ అధ్యక్షుడు బొంతు సూర్యనారాయణ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: పథకాలకు అర్హులైన ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న లక్ష్యంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశ పెట్టారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. కృష్ణాపురం సచివాలయ పరిధిలోని జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, హౌసింగ్ ఏఈ టి.మోహన్‌రావు, సర్పంచ్ కంబపురామిరెడ్డి, నాయకులు మహంతి పెదరామినాయుడు, చినరామినాయుడు, మహంతిపాలెం సర్పంచ్ గొర్లె అప్పలనర్సునాయుడు, నాయకులు రెడ్డి అప్పలనాయుడు, కెల్ల రమణ, గొర్లె అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామ సచివాలయం యూనిట్‌గా అర్హత గల ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నట్లు ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. పూడివలస, కొయ్యాం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాల్లో భాగంగా పలువురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు మురళీధర్‌బాబా, పూడివలస సర్పంచ్ కృష్ణారావు, నాయకులు సుధాకర్, రామారావు, జగదీష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శని త్రయోదశి పూజలు



శనీశ్వరునికి తైలాభిషేకం

శ్రీకాకుళం కల్చరల్: బలరామ క్షేత్రమైన ఉమారుద్రకోటేశ్వర స్వామి ఆలయంలో శనిత్రయోదశి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి, చంద్రశేఖర శర్మల ఆధ్వర్యంలో భక్తులు శనీశ్వరునికి నువ్వులు, నూనె, కొబ్బరికాయలు, అరటి పండ్లతో అభిషేకాలు చేశారు. అనంతరం ఉమారుద్రునికి పాలాభిషేకాలు నిర్వహించారు.

బూరవెల్లిలో 'ఆయుధ పూజ'



ఆయుధ పూజ చేస్తున్న వేతనదారులు

గార: బూరవెల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు ముగియనున్న సందర్భంగా సామాన్లకు శనివారం ఆయుధ పూజ నిర్వహించారు. ఏటా పనులు ముగిసిన తర్వాత ఉపాధి పనిముట్లను శుభ్రం చేసి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మారావుపాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



మొక్కలు నాటుతున్న మంత్రి

శ్రీకాకుళం రూరల్: ప్రతి మొక్కను కుటుంబ సభ్యునిలా భావించి సంరక్షించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు పిలుపునిచ్చారు. చౌదరి సత్యనారాయణ ట్రస్ట్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా మండల పరిధిలోని సాయిగౌతమినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీలో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొక్కలు అంటే తనకు చాలా ఇష్టమని, తన పరిధిలోని ప్రతి మొక్కను ఆప్యాయంగా చూసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏపీఎన్‌జీవో సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తంనాయుడు, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మీ, తాండ్ర అరుణ, బొడ్డేపల్లి అజంతా, బగాది కిషోర్, చౌదరి సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు



టాపర్లను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సురేఖ, అధ్యాపకులు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విద్యార్థులు ఏపీ పీజీసెట్, ఎడ్‌సెట్–2023 ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ కొనియాడారు. శనివారం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.హరిత, డాక్టర్ రామారావు, ఆదినారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

కేబినెట్ నిర్ణయంపై హర్షం



గుమ్మా నగేష్

శ్రీకాకుళం కల్చరల్: రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో అర్చకుల కోసం తీసుకున్న కొన్ని నిర్ణయాలు అర్చకుల కుటుంబాలలో సంతోషాన్ని నింపాయని జిల్లా బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గుమ్మా నగేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.అర్చకుల జీతాలు పెంపు, రిటైర్‌మెంట్ లేకుండా నిర్ణయం, వంశపారంపర్య హక్కును పునరుద్ధరించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో మాజీ శాసనసభ్యులు కేఏఎన్ భుక్త, సంఘ కార్యదర్శి భాస్కరభట్ల శ్రీరామశర్మ, అరసవల్లి ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, వీవీఎస్ ప్రకాష్ ఉన్నారు.